జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం 9-1-2026


# సహకార ఎన్నికలేనా..?

- కాంగ్రెస్ ద్వితీయ శ్రేణి నాయకుల్లో చిగురిస్తున్న ఆశలు
- జిల్లా నాయకుల మద్దతు కూడగట్టుకునే యత్నం




**కరీంనగర్,జనవరి 8 :**
ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలను ఇక నామినేటెడ్ ప్రతిపాదికన ఎన్నికుంటారనే చర్చ జిల్లా వ్యాప్తంగా సాగుతోంది. ఇప్పటివరకు ఈ సంఘాలకు ఎన్నికలు నిర్వహించగా ఇటీవల ఆయా పాలకవర్గాలను రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఈ సంఘాలకు ఎన్నికలు జరిగాక సొసైటీ చైర్మన్లు, సభ్యులతో పాలకవర్గం ఏర్పడేది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న పీఏసీఎస్‌ల చైర్మన్లు, డీసీసీబీకి చైర్మన్, పాలకవర్గాన్ని ఎన్నుకునేవారు. కానీ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం సహకార సొసైటీల పదవులను నామినేటెడ్ చేసే యోచనలో ఉన్నట్లు తెలియడంతో నాయకులు ఎవరి ప్రయత్నాల్లో వారు బిజీ అయారు. గ్రామీణ స్థాయిలో డిమాండ్ ఉన్న పదవి కావడంతో సహకార ఎన్నికలు హెూరాహెూరిగా సాగేవి. కానీ ప్రస్తుతం పదవులను నామినేట్ చేస్తారనే వార్తల నేపథ్యంలో కాంగ్రెస్‌లోని ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకుల్లో కొత్త ఆశలు చిగురించాయి. హైదరాబాద్ దారి పట్టిన నాయకులు తమ పేర్లు నామినేట్ చేయాలని కోరుతున్నారు. కాగా సహకార సంఘాల పాలక వర్గాలు, డీసీసీసీబి, డీసీఎంఎస్ పాలక వర్గాలను నామినేటెడ్ విధానంలో భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామాల్లో కీలకమైన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సొసైటీ) పదవుల కోసం అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పటికే గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను
# త్వరితగతిన పూర్తి చేయాలి

- సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో నెలలో 100 ఇండ్లు ప్రారంభానికి సిద్ధం చేయాలి
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ - సిరిసిల్ల 8 వార్డ్ లో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

6

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జనవరి ఉ 08 (ప్రజాజ్యోతి):**
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 8వ వార్డ్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను గురువారం ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు.వార్డ్ లోని బడుగు లక్ష్మ, బడుగు బాబు సునీత, కత్తెర లక్ష్మ, బడుగు ప్రియాంక ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటుండగా ఇంచార్జి కలెక్టర్ వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడారు. ఇల్లు ఎప్పుడు మొదలు పెట్టారు ప్రభుత్వ సహాయం అందుతుందా తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 808 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని, వాటిలో 554 ఇండ్లకు ముగ్గు పోశారని, 461 ఇండ్లు బేస్ మెంట్ లెవెల్...



## పెండింగ్ వీ-హబ్ భవన పనులు త్వరితగతిన
# పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
రంగంపల్లి లోని వీ-హబ్ నూతన భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

6



# పెద్దపల్లి హెడ్‌క్వార్టర్‌లోనే జిల్లా కోర్టు ఉండాలి

**న్యాయవాదుల నిరసనకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి సంఘీభావం**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి) జనవరి 8:** పెద్దపల్లి జిల్లా కోర్టును జిల్లా కేంద్రం పెద్దపల్లిలోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ న్యాయవాదులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి సంఘీభావం తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఈ నిరసనలో ఆయన పాల్గొని న్యాయవాదుల డిమాండ్‌కు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా కర్రే సంజీవరెడ్డి మాట్లాడుతూ, జిల్లా హెడ్క్వార్టర్‌లోనే కోర్టు ఉండటం ప్రజలకు, న్యాయవాదులకు, న్యాయవ్యవస్థకు అనుకూలమని పేర్కొన్నారు. కోర్టు ఇతర ప్రాంతాలకు తరలిస్తే సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో మౌలిక సదుపాయాలు, రవాణా సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయని, అందువల్ల పెద్దపల్లినే కోర్టు కేంద్రంగా కొనసాగించాల్సినఅవసరంఉందనిస్పష్టం చేశారు. న్యాయవాదులు మాట్లాడుతూ, కోర్టు స్థానం మార్పు నిర్ణయం వెనక్కి తీసుకుని,




పెద్దపల్లి హెడ్క్వార్టర్‌లోనే జిల్లా కోర్టును కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ న్యాయబద్ధమైన డిమాండ్‌ను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూరియా యాప్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా సహకార అధికారి శ్రీ మాల**

**సుల్తానాబాద్ జనవరి 8 (ప్రజాజ్యోతి):** జిల్లాలో ఎక్కడా యూరియా కొరత లేదని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన యూరియా యాప్ ద్వారా రైతులు ముందుగా బుక్ చేసుకుని సులభంగా ఎరువులు పొందవచ్చని జిల్లా సహకార అధికారి శ్రీ మాల తెలిపారు. గురువారం సుల్తానాబాద్ మండలంలోని చిన్నకల్వల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ గోదాంను ఆయన సందర్శించి యూరియా నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన శ్రీ మాల, రాష్ట్ర ప్రభుత్వం పెద్దపల్లి జిల్లాను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిందని తెలిపారు. అందువల్ల జిల్లాలోని రైతులందరూ తప్పనిసరిగా ఈ యాప్‌ను వినియోగించి యూరియాను బుక్ చేసుకోవాలని



సూచించారు. గతంలో మాదిరిగా సొసైటీల వద్ద గంటల తరబడి లైన్లు కట్టే అవసరం ఇక లేదని, ఇంట్లో నుంచే యాప్ ద్వారా బుకింగ్ చేసుకుని నిర్ణీత సమయంలో యూరియాను పొందవచ్చని చెప్పారు. యాప్ ద్వారా అందుతున్న సేవలపై రైతుల అభిప్రాయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ విధానం రైతులకు ఎంతో సౌకర్యవంతంగా ఉండటమే కాకుండా పారదర్శకతను కూడా పెంచుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీబీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఇంతియాజ్ అలీ, సంఘ సీఈవో వల్లకొండ రమేష్, సిబ్బంది పరశురాములు, సంపత్, సతీష్, శ్రవణ్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# కోతుల బెడద తీర్చడానికి గ్రామస్తుల నిర్ణయం

**గ్రామ పంచాయతీ ఏకగ్రీవ తీర్మానం సర్పంచి దొమ్మాట నరసయ్య**



**ఎల్లారెడ్డిపేట జనవరి 8 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో కోతుల బెడద ఎక్కువగా ఉండటంతో గ్రామస్తులు గురువారం కమిటీగా ఏర్పడి కోతుల బెడదను తొలగించుకోవడానికి తీర్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య అధ్యక్షతన అన్ని కుల సంఘాల పెద్ద మనుషులు గ్రామస్తులు సమావేశం ఏర్పాటు చేసుకొని కోతులు కుక్కలు గ్రామంలో ఇబ్బందికరంగా మారాయని అన్నారు .చిన్నపిల్లలు మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారని తక్షణమే వీటి నుండి రక్షణ పొందే విధంగా పదిమంది పెద్ద మనుషులతో కమిటీని ఏర్పాటు చేశారు .ప్రతి ఇంటికి కొంత నగదును జమ చేసుకొని ఆరు నెలల కాలం వరకు కోతులు కుక్కల బెడద తీర్చుకోవాలని సమిష్టిగా నిర్ణయం తీసుకున్నారు ఈ సమావేశంలో ఉపసర్పంచ్ మధుసూదన్ రెడ్డి గ్రామస్తులు కుల సంఘాల పెద్ద మనుషులు పాల్గొన్నారు.

# ఎస్సి కాలనీలో డ్రైనేజీ నిర్మాణం కొరకు స్థల పరిశీలన

**కొనరావుపేట: జనవరి. 08(ప్రజా జ్యోతి) :** కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామం లోని ఎస్సీ కాలనీలో డ్రైనేజీ నిర్మాణం కోసం పంచాయతీరాజ్ డిఇ పవనకుమారి స్థల పరిశీలన చేశారు అలాగే శిధిలావస్థలో ఉన్న గ్రామపంచాయతీ భవనము ప్రాథమిక పాఠశాలను అసంపూర్తిగా ఉన్న మహిళా సంఘభవనాన్ని పరిశీలించారు ఇందులో సర్పంచ్ జిన్నా అనుష అనిల్ కుమార్ ఉపసర్పంచ్ వాసంపెల్లి శ్రీనివాస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి పిఆర్ ఎఇ అంజయ్య పంచాయితీ కార్యదర్శి రాజయ్య వార్డు సభ్యులు కిరణ్ బాలరాజు ఆనందం లక్ష్మ గ్రామస్తులు పరిశరములు ఉన్నారు.





# విద్యార్థులకు యూనిఫామ్స్ అందించిన

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**తిమ్మాపూర్ జనవరి 8( ప్రజాజ్యోతి ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు గురువారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వచ్చారు విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. చదువుబాగాచదవాలనివిద్యార్థులకుసూచించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ యూనిఫామ్స్ అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# ఉల్లాస్ అమ్మకు అక్షరమాల శిక్షణకు శ్రీకారం

**సుల్తానాబాద్ జనవరి 8 (ప్రజాజ్యోతి) :** సుల్తానాబాద్ పురపాలక సంఘ ఆధ్వర్యంలో ఉల్లాస్ అమ్మకు అక్షరమాల శిక్షణా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. మండలపరిషత్ కార్యాలయ మీటింగ్ హాల్‌లో ఉదయం 11 గంటలకు జరిగిన ఈ కార్యక్రమంలో ఏ ఎల్ ఎఫ్ అధ్యక్షులు, ఓబి సభ్యులు, ఉల్లాస్ రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు. స్వశక్తి సంఘాల్లోని నిరక్షరాస్య సభ్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం అందించిన పాఠ్యపుస్తకాల ద్వారా ప్రతిరోజూ చదువు నేర్పించడంతో పాటు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. మహిళలలో చదువుపై అవగాహన పెంచి, సామాజిక అభివృద్ధిలో భాగస్వాములుగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి. రమేష్, మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్, వయోజన విద్యా శాఖ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్, సీ.ఓ. స్వరూపతో పాటు మున్సిపల్ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## పల్లెల్లో విద్యుత్ అధికారుల పల్లె బాట




**జమ్మికుంట, జనవరి08 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండలం పాపక్కపల్లి లో విద్యుత్ అధికారులు ప్రజాబాట నిర్వహించారు.. ఏఈ సారయ్య మాట్లాడుతూ.. ఓల్టేజ్ సమస్యలు, లూస్ వైర్లు, విద్యుత్ సరఫరాలో అంతరాయం, ట్రాన్స్‌ఫార్మర్లలో లోపాలు వంటి సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. విద్యుత్ లో అంతరాయం ఉన్నపుడు సొంతగా రైతులు రిపేర్లు చేయవద్దని 11కెవి వైర్లు తాకి ప్రమాదాలు సంభవిస్తాయని సూచించారు.. సర్పంచ్ గాజనవేణి లక్ష్మ, ఉప సర్పంచ్ పుట్టకొక్కుల రాజు, లైన్మెన్ మోహన్, హెల్పర్ రవి, రైతులు పాల్గొన్నారు.

## పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై ఆకస్మిక తనిఖీ

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ

**కరీంనగర్ టౌన్ జనవరి 8 (ప్రజాజ్యోతి):** పిఓ ఎన్సిడి డాక్టర్ ఉమాశ్రీ కలిసి కేశపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొత్తగట్టు , మానకొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చెంజర్ల పల్లె దవాఖానాలను ఆకస్మిక తనిఖీ చేశారు.హాజరు రిజిస్టర్, గర్భవతుల నమోదుల రిజిస్టరు, పిల్లల వ్యాధినిరోధక టీకాల రిజిస్టరు, అసంక్రమిత వ్యాధుల రిజిస్టర్లను ఇతర రికార్డులను తనిఖీ చేశారు.ఎన్ సి డి రిజిస్టర్లో లో అసంక్రామిత వ్యాధిగ్రస్తుల వివరాల నమోదును పరిశీలించి వారికి మందులు ఇస్తున్న తీరును పరిశీలించారు. సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులను పరిశీలించారు. ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులలో మహిళల రీస్క్రీనింగ్ 100% పూర్తి చేస్తూ ఫాలోఅప్ చేయాలన్నారు. శుక్రవారం సభ రిపోర్టులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గాని స్పెషలిస్ట్ డాక్టర్ ఉన్న రిఫరల్ సెంటర్ కి గానీ గర్భవతులను రెగ్యులర్ చెకప్ కొరకు ఎన్నిసార్లైనా 102 ఉచిత వాహనం ను ఉపయోగించుకోవాలన్నారు. వారిని పి.హెచ్.సి నార్మల్ డెలివరీ ల కొరకు మోటివేషన్ చేయాలన్నారు. వ్యాధి నిరోధక టీకాలకు సంబంధించిన డ్యూ లిస్ట్ ను పరిశీలిస్తూ సమయానుసారంగా పిల్లలందరికీ 100% పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇస్తూ రికార్డులను ఆన్లైన్లో పోర్టల్ లో అప్డేట్ చేయాలన్నారు.ఈ తనిఖీ కార్యక్రమంలో పి ఓ ఎన్ సి డి డాక్టర్ ఉమాశ్రీ మరియు సంబంధిత మహిళ ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ఉన్నారు.



## అనారోగ్యంతో రైల్వే స్టేషన్‌లో ఓ వ్యక్తి మృతి

**జమ్మికుంట, జనవరి08 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట రైల్వే స్టేషన్ లో ఓ వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందినట్లు రైల్వే పోలీస్ తిరుపతి తెలిపారు. మంచిర్యాల జిల్లా రామకృష్ణపూర్ కి చెందిన వద్దూరి కుమార్ (36 ) జీవనోపాధి కోసం 2 నెలల క్రితం జమ్మికుంట కు వచ్చి కూలి పని చేస్తూ రైల్వేస్టేషన్ నిద్రించేవాడు. మృతుడు పని చేసిన యజమాని వద్ద మృతుని భార్య ఫోన్ నెంబర్ తీసుకుని సమాచారం అందించారు. మృతునికి భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు.మృతదేహం జమ్మికుంట ప్రభుత్వ హాస్పిటల్ జమ్మికుంట మార్చురీ లో భద్రపరిచారు.



## అమ్మ ఫౌండేషన్ దుమలలో 50 కిలోల బియ్యం వితరణ

**ఎల్లారెడ్డిపేట జనవరి 8( ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలం లోనిదుమల గ్రామంలో లోకినిరాజయ్య అలియాస్ భీమన్న తల్లి మృతి చెందడంతో వారి చెల్లెలు బాల కటిక పేదరికంతో జీవనం సాగించడం మాజీ జనశక్తి దలకమాండరైన బీమా అన్న కుటుంబ పరిస్థితి పలువురు మా ఫౌండేషన్ దృష్టికి తీసుకురాగా మా వంతు సహాయంగా 50 కిలోల బియ్యాన్ని వితరణ చేశారు. అని ఫౌండేషన్ కన్వీనర్ ఆకుల మురళి గౌడ్ తెలిపారు .గ్రామ సర్పంచ్ శరవింద ,కానాపురం లక్ష్మణ్ ,అడ్వకేట్ పశువుల కృష్ణ ,కదిరి శ్రీనివాస్ ,బందారి బాల్రెడ్డి ,సిరిపురం రాజిరెడ్డి ,దుంపలపల్లి సతీష్ ,కుమార్ రాజు, పిల్లి రాజు, వినయ్ ,తదితరులు పాల్గొన్నారు.



## బండి సంజయ్ చేతుల మీదుగా దుబ్బ రాజన్న జాతర పోస్టర్ ఆవిష్కరణ

**వేములవాడ జనవరి, 8: ప్రజాజ్యోతి.** జనవరి 17, 18 తేదీల్లో నాగయ్యపల్లిలో దుబ్బ రాజన్న స్వామి జాతరవేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లి గ్రామంలో వెలసిన శ్రీ దుబ్బ రాజన్న స్వామి వారి జాతర ఈ నెల 17, 18 తేదీల్లో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించనున్న నేపథ్యంలోజాతరపోస్టర్‌ను కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగాగురువారంఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి జాతర విశేషాలను వివరించారు. దుబ్బ రాజన్న స్వామి ఆశీస్సులతో జాతర విజయవంతంగా జరగాలని మంత్రి బండి సంజయ్ కుమార్ ఆకాంక్షించారు.ప్రతి సంవత్సరం సంప్రదాయబద్ధంగా నిర్వహించే దుబ్బ రాజన్న స్వామి జాతర ప్రాంత ప్రజల భక్తి విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తోందని గ్రామ పెద్దలు తెలిపారు. జాతరకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉన్నందున, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 17, 18 తేదీల్లో జరగనున్న దుబ్బ రాజన్న స్వామి జాతరలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దైవకృప పొందాలని గ్రామస్తులు ప్రజలకు హృదయపూర్వక ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో పూజారి మాసం మల్లేశం. రొండి శేఖర్. బండి రజనీకాంత్. బండి రాజు. తదితరులు ఉన్నారు.



## ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడిగా దొంతరవేన రమేష్

### ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఉపసర్పంచ్ లు

**జమ్మికుంట, జనవరి 8 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండల ఉపసర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడిగా మాచనపల్లి గ్రామ ఉపసర్పంచ్ రమేష్ యాదవ్ ను ఎన్నుకున్నారు. బుధవారం జరిగిన సమావేశంలో మండలంలోని 12 మంది ఉపసర్పంచు లు రమేష్ కు మద్దతు తెలపడంతో మండల ఫోరం ఉపసర్పంచు ల అధ్యక్షుడిగా రమేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ అవకాశాన్ని కల్పించిన సహచర ఉప సర్పంచ్ అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో గ్రామాల అభివృద్ధి కొరకు ఉపసర్పంచుల సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం తోని అధికారులతో సమస్యల పరిష్కారం కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆశీస్సులతో కేంద్రం నుండి నిధులు తీసుకురావడానికి కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉప సర్పంచ్ లు పాల్గొన్నారు.



## కృత్రిమ మేథకు కేరాఫ్ అడ్రెస్ గా హైదరాబాద్

### - ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**మంథని, జనవరి 08 (ప్రజాజ్యోతి):** కృత్రిమ మేథ సాంకేతికతలో దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా హైదరాబాద్ పరుగులు పెడుతోందని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. గురువారం ఆయన హైటెక్ సిటీలో ఎయిడెన్ ఏఐ ఇంజనీరింగ్ కేంద్రం విస్తరణ పనులను ప్రారంభించిన సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రసంగించారు. రెండేళ్లలో తమ ప్రభుత్వం అభివృద్ధి చేసిన ఎకో సిస్టం వల్ల ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు నేడు తెలంగాణా వైపు చూస్తున్నాయని శ్రీధర్ బాబు తెలిపారు. ఎయిడెన్ ఏఐలో ప్రస్తుతం 500 మంది నిపుణులు పనిచేస్తుండగా వచ్చే రెండేళ్లలో మరో 500 మంది ప్రతిభావంతులకు ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. న్యూజెర్సీలోని ప్రిన్స్ టన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థ కృత్రిమ మేథలో నూతన ఆవిష్కరణల ద్వారా ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని తెలిపారు. ఏఐని విస్తృత కార్యకలాపాలకు అభివృద్ధి చేసే సంస్థలను తమ ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహిస్తుందని శ్రీధర్ బాబు వివరించారు.కార్యక్రమంలో సంస్థ సిఇఓ కిరణ్ వెంట్రప్రగడ, సిఒఒ శ్రీని కమిడి, కవితా మురళీ కృష్ణలు పాల్గొన్నారు.



# రుద్రంగి లో యూరియా కొరత లేదు.అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్.ప్రదీప్ కుమార్





**వేములవాడ జనవరి, 8:ప్రజాజ్యోతిః**
రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో యూరియా కొరత లేదని రైతులు ఆందోళన చెందవందని జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ప్రదీప్ కుమార్ అన్నారు.స్థానిక రైతు వేదికలో మీడియా సమావేశం నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ రుద్రంగి లో యూరియా కొరత లేదని రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, సనుగుల-రుద్రంగి ఆధ్వర్యం లో ఈ పాస్ యంత్రంలో ఆన్లైన్ డిడి నంబర్ నమోదు సమయంలో కొంత సాంకేతిక లోపం ఏర్పడడంతో రైతులు వేచి ఉండడం జరిగిందని దానిని కొన్ని న్యూస్ పేపర్లో యూరియా కొరత ఉందని ప్రచురించడం జరిగిందని అది వాస్తవం అన్నారు. రెగ్యులర్ గా యూరియా స్టాక్ వస్తుందని ఇప్పటివరకు దాదాపు 10 వేల బస్తాలు పంపిణీ చేయడం జరిగింది అని అన్నారు.యూరియా కొరత లేదని సాంకేతిక లోపం వల్ల యూరియా పంపిణీ ఆలస్యం అయ్యిందని ఇకముందు సాంకేతిక లోపం జరగకుండా ఉండేల చర్యలు తీసుకుంటామని అన్నారు..ఈ కార్యక్రమంలో, ప్రియదర్శిని, సిబ్బంది పాల్గొన్నారు.

# ముస్తాబాద్ మండల సర్పంచ్ల ఫోరం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక



**ముస్తాబాద్, జనవరి 8 ( ప్రజా జ్యోతి ):**
గురువారం రోజున ముస్తాబాద్ మండల సర్పంచ్ల ఫోరం కార్యవర్గం ఎన్నికల కోసం సమావేశం ఏర్పాటు చేయగా, సమావేశంలో ముస్తాబాద్ మండల సర్పంచ్ల ఫోరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశంలో మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా బంధనకల్ గ్రామానికి చెందిన చిగురు నరేష్ ఏకగ్రీవంగా ఎన్నుకోగా, ఉపాధ్యక్షులుగా మొర్రపూర్ గ్రామానికి చెందిన భూక్య రాజనాయక్, కార్యదర్శిగా చిప్పలపల్లి గ్రామానికి చెందిన మచేటి లక్ష్మణ్, సంయుక్త కార్యదర్శిగా పోతుగల్ గ్రామానికి చెందిన పెద్దిగారి యాదమ్మ ఉ శ్రీనివాస్, కోశాధికారిగా కొండాపూర్ గ్రామానికి చెందిన పెండ్యాల్ల మహిపాల్ రెడ్డిలను ఎన్నుకున్నారు.అలాగే కార్యవర్గ సభ్యులుగా బొమ్మేన ఆంజనేయులు, భూక్య సరిత రాజ్ నాయక్, కోటగిరి ఎల్లవ్వ ఉ ఎల్లయ్య, దోనుకుల రాజామల్లవ్వ ఉ కర్ణాకర్లను ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు, ముస్తాబాద్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, మాజీ సెస్ డైరెక్టర్ ఏనుగు విజయ రామారావు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు చీటి వెంకట నర్సింగరావు, గాడిచర్ల దేవయ్య, మాజీ ఉమ్మడి జిల్లా కో-ఆప్షన్ మెంబర్ సర్వర్ పాషా, ముస్తాబాద్ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి, మాజీ కో-ఆప్షన్ మెంబర్ అన్వర్, మాజీ పట్టణ అధ్యక్షులు గూడూరి భరత్, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహర్, ముస్తాబాద్ మండల యూత్ అధ్యక్షులు శీలం స్వామి, మాజీ సర్పంచ్ ధమ్మ రవీందర్ రెడ్డి, ముస్తాబాద్ మండల బి ఆర్ ఎస్ వి అధ్యక్షులు ఎండి నవాజ్, కేటీఆర్ సేన మండల అధ్యక్షులు వంగూరి దిలీప్తో పాటు వివిధ గ్రామాల నుంచి నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉచిత అంత్యక్రియలకు శ్రీకారం చుట్టిన రంగరావుపల్లి సర్పంచ్ దానరి శంకరయ్య



**గంగాధర జనవరి 08:(ప్రజా జ్యోతి):**
గంగాధర మండలం రంగారావుపల్లి గ్రామంలో ఉచిత అంత్యక్రియల కార్యక్రమానికి సర్పంచ్ దాసరి శంకరయ్య శ్రీకారం చుట్టారు. గురువారం గ్రామానికి చెందిన గంగాధర భూలక్ష్మ వయసు (85) అనే వృద్ధురాలు మరణించగా, ఆమె అంత్యక్రియలకు అయ్యే ఖర్చు మొత్తం సర్పంచ్ దాసరి శంకరయ్య ట్రస్ట్ ద్వారా ఆమె కుటుంబీకులకు అందజేశారు. ఈ సందర్భంగా దాసరి శంకరయ్య మాట్లాడుతూ...గ్రామంలో ఎవరు మరణించిన ట్రస్ట్ ద్వారా ఉచిత అంత్యక్రియలతో పాటు ఆరోజు వచ్చినవారికి అన్నదానం చేస్తామన్నారు. సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలనే సంకల్పంతో ఉచిత అంత్యక్రియల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

# ఊసన్నపల్లి పాఠశాలలో విద్యా సామాగ్రి అందజేత

## సర్పంచ్ రేకుల జ్యోతి



**కాల్వ శ్రీరాంపూర్ జనవరి 8 (ప్రజా జ్యోతి):**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఉష న్న పల్లె గ్రామంలో గల పాఠశాలలో బోధన. క్రీడా సామాగ్రిని. గురువారం రోజున విద్యార్థులకు .సర్పంచ్ రేకుల జ్యోతి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఐదో తరగతి చదువు తున్న హరినాథరెడ్డి విద్యార్థి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య. సెక్రటరీ సోయాబుద్దీన్. ఉపాధ్యాయ బృందం .విద్యార్థిని. విద్యార్థులు పాల్గొన్నారు.

# మళ్లీ బొప్పాపూర్ లో దొంగతనం

## తాళం వేసిన ఇండ్లే వారి లక్ష్యం



**ఎల్లారెడ్డిపేట జనవరి 8 (ప్రజా జ్యోతి ):**ఎల్లారెడ్డిపేట మండల రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో బుధవారం రాత్రి బీసీ కాలనీలో గడ్డి చంద్రయ్య ఇంట్లో దొంగతనం జరిగింది. దొంగతనంలో మూడు తులాల బంగారము, 25 వేల రూపాయల నగదు దొంగలు ఎత్తుకెళ్లాలని కుటుంబ సభ్యులు తెలిపారు .పోలీసులు లకు కుటుంబ సభ్యుల సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మధుర నగర్లో సైబర్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమం



**గంగాధర జనవరి 08:(ప్రజా జ్యోతి):**
గంగాధర మండలం మధురానగర్ గ్రామంలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాలలో గురువారం "సైబర్ కా ఫుల్ స్టాప అనే అవగాహన కార్యక్రమాన్ని గంగాధర ఎస్ఐ వంశీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్ఐ వంశీ కృష్ణ..మహిళా రక్షణ ఉ పిల్లల సంరక్షణ అను అంశాలపై విద్యార్థినులకు విస్తృత అవగాహన కల్పించారు. డేటింగ్ యాప్లు,సైబర్ బుల్లీయింగ్,సైబర్ స్టాకింగ్,మ్యాట్రిమోనియల్ మోసాలు,పిల్లలపై లైంగిక వేధింపులు మరియు సంబంధిత సైబర్ మోసాలు,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన విధానం, ఆన్లైన్లో వ్యక్తిగత సమాచారం రక్షణ, అనుమానాస్పద సంఘటనలు ఎదురైనప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాల్సిన అవసరం ఉందని విద్యార్థినులకు స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులతో సైబర్ సెక్యూరిటీ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల్లో పారిశుద్ధ్యం అందరి బాధ్యత

## - పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య మంథని,

**జనవరి 08 (ప్రజాజ్యోతి):**
గ్రామాల్లో పారిశుధ్యం అందరి బాధ్యత ఆని పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీరబ్రహ్మయ్య అన్నారు. గురువారం మంథని మండలంలోని సురయ్యపల్లి,గద్దలపల్లి (ధర్మారం) గ్రామపంచాయతీల్లో డిపిఓ వీరబుచ్చయ్య పర్యటించారు. ఈ సందర్భంగా డిపిఓ వీరబుచ్చయ్య ఆయా గ్రామాల్లో మురికి కాలువలను, నర్సరీలను సిగ్రిగ్రేషన్ షెడ్లను పరిశీలించారు. గ్రామపంచాయతీల రికార్డులను పరిశీలించి, వంద శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు. కార్యక్రమాల్లో మంథని ఎంపీడీవో కంకణాల శ్రీజారెడ్డి, సూరయ్యపల్లి సర్పంచ్ ఆర్ల నాగరాజు, ఉప సర్పంచ్ పులి సూచిత వరుణ్ గౌడ్, గద్దలపల్లి సర్పంచ్ తోంబూరపు సుజాత తిరుపతి, ఆయా గ్రామాల వార్డ్ సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## నిరుపయోగంగా కొనరావుపేట బస్టాండ్



**కోనరావుపేట: జనవరి.08(ప్రజా జ్యోతి):** కొనరావుపేట బస్టాండ్ నిరుపయోగంగా మారింది బస్టాండ్ వద్ద బస్సులు ఆపకుండా అంబేద్కర్ ముందు ఆపడంతో విద్యార్థులు ప్రయాణికులు అంబేద్కర్ ముందు చెట్ల కింద దుకాణ సముదాయాల వద్ద కూర్చుంటున్నారు ఆర్టీసీ అధికారులకు గ్రామస్తులు పలుమార్లు విన్నవించుకున్న బస్సులు మాత్రం బస్టాండ్ ముందు నిలపడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు బస్టాండ్ ముందు బస్సులు నిలిపేలా ఆర్టీసీ డ్రైవర్లకు ఆదేశించాలని విద్యార్థులు గ్రామస్తులు ఆర్టీసీ అధికారులను కోరారు.

## పిల్లలతో అక్షరాభ్యాసం చేయించిన

**- సర్పంచ్ శ్రావణి**



**ధర్మారం,జనవరి8(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలంలోని పత్తిపాక గ్రామం అంగన్వాడి కేంద్రం 1 లో పోషకాహార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పత్తిపాక గ్రామ సర్పంచ్ మందాల శ్రావణి హరీష్ ఆధ్వర్యంలో ఏఎల్ఎం ఎసిసి కమిటీని ఏర్పాటు చేశారు.అనంతరం అన్నప్రాసన,అక్షరాభ్యాసం పిల్లలతో సర్పంచ్ శ్రావణి చేయించారు.ఐసిడిఎస్ సూపర్వైజర్ బ్లాండిన గర్భిణీ స్త్రీలు బాలింతలకు పోషకాహారం గురించి వివరించారు.ఈ సందర్భంగా పిల్లల బరువులు,ఎత్తులు కొలిచి పిల్లల పెరుగుదల గురించి,పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలు పల్లీలు, నువ్వులు,బెల్లం,నెయ్యి, ఆకుకూరలు,గుడ్లు,పాలు పండ్లు,బొప్పాయి, క్యారెట్ ఎక్కువగా తినాలని తల్లులకు వివరించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఏదుల అంజయ్య,జిల్లెల. కాంత,ఎ.అంజమ్మ అంగన్వాడీ టీచర్ నీలం వరలక్ష్మి,ఆశ కార్యకర్తలు మమత,జలజ తల్లులు,గర్భిణీ స్త్రీలు,పిల్లలు పాల్గొన్నారు.

## ఇళ్లు పరిశీలించిన ప్రభుత్వ విప్

**వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**కోనరావుపేట: జనవరి.08(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో నిర్మితం అవుతున్న ఇందిరమ్మ ఇళ్లను గురువారం రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు అతని వెంట కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి మండల అధ్యక్షులు ఫిరోజ్ పాషా కాంగ్రెస్ పార్టీ నాయకులు నందు గౌడ్ తదితరులు ఉన్నారు.



# ఎరువుల పంపిణీలో ఇబ్బందులు రావద్దు..జిల్లాలో కొరత లేదు

**-యూరియా పంపిణీ, ఇతర అంశాల పరిశీలనకు జిల్లా, మండల టాస్క్ ఫోర్స్ టీమ్ ఏర్పాటు**

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్-హాజరైన ఎస్పీ మహేష్ బి గీతే**

**-ఎరువుల పంపిణీపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జనవరి - 08 (ప్రజాజ్యోతి):** జిల్లాలో ఎరువుల కొరత లేదని, పంపిణీలో ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. యూరియా పంపిణీ, ఇతర అంశాల పరిశీలన, జిల్లా, మండల టాస్క్ ఫోర్స్ టీమ్ ఏర్పాటు తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి గురువారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతేతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం 1,87,000 ఎకరాల్లో వివిధ పంటల సాగు అవుతున్నాయని, దానికి 21 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని తెలిపారు. ఇప్పటిదాకా 13 వేల మెట్రిక్ టన్నుల యూరియా విక్రయాలు జరిగాయని వెల్లడించారు. ఇంకా రెండు వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. యూరియా ఇబ్బందులు రాకుండా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఆపేరల పార్కులో నిల్వ చేశామని వెల్లడించారు. పంటల సాగుకు అనుగుణంగా ఎరువులు తెప్పిస్తున్నామని వివరించారు. పీ ఏ సీ ఎస్, ఐకేపీ, డీసీఎంఎస్, ప్రైవేట్ ఫెర్టిలైజర్ డీలర్లు ఈపాస్ యంత్రాల ద్వారానే ఎరువులు విక్రయించాలని, రిజిస్టర్లలో పట్టాదారు పాసుపుస్తకం రైతుల వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. పీఏసీఎస్ ల వద్ద రైతుల కోసం షామియానా ఏర్పాటు చేయాలని, తాగునీటి వసతి కల్పించాలని ఆదేశించారు. **టాస్క్ ఫోర్స్ టీమ్ లు తనిఖీ చేయాలి:** జిల్లాలో ఎరువుల పంపిణీ, నిలువలు తదితర అంశాలను టాస్క్ ఫోర్స్ టీమ్ లు తనిఖీ చేయాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. మండల, జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ టీంలు ఏర్పాటు చేస్తున్నామని, జిల్లా స్థాయి టీమ్ లో కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా సహకార అధికారి, డి ఆర్ డి ఓ, మార్క్ ఫెడ్ డిఎం తదితరులు ఉంటారని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. అలాగే మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్ టీమ్ లో తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారి, ఎస్ హెచ్ ఓ ఉంటారని వెల్లడించారు మండల స్థాయి టాస్క్ ఫోర్స్ టీం తమ పరిధిలోని రెండు షాపులను రోజూ తనిఖీ చేయాలని సూచించారు. ఆయా షాపులలో ఉదయం స్టాక్ నిలువలు, రాత్రి స్టాక్ నిలువల రిజిస్టర్లు తనిఖీ చేయాలని ప్రస్తుతం రిజిస్టర్ లో స్టాక్ నిలువలు దుకాణంలో నిలువలు పరిశీలించాలని ఆదేశించారు. ఏమైనా తేడాలు ఉంటే మండల వ్యవసాయ అధికారి ద్వారా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎరువుల దుకాణాల వద్ద రద్దీని నియంత్రించాలని, ఎరువుల కొరత ఉందని చేసే అసత్య ప్రచారాలను నియంత్రించాలని సూచించారు.ఎరువులు వ్యవసాయానికి వినియోగించేలా చూడాలని, పక్కదారి పట్టించి ఇతర అవసరాలకు వాడకుండా పర్యవేక్షించాలని టాస్క్ ఫోర్స్ టీంలకు ఎస్పీ మహేష్ బి గితే సూచించారు. అనవసర ఆందోళనలు, అసత్య ప్రచారాలు చేసే వారిపై దృష్టి సారించాలని ఆదేశించారు. సరైన లైసెన్స్ లేకుండా ఎరువుల విక్రయాలు, నకిలీ యూరియా విక్రయాల పై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ గీత, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా సహకార అధికారి రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో విజయవంతమైన లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్స



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జనవరి 8, (ప్రజా జ్యోతి):** పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మరో క్లిష్టమైన శస్త్రచికిత్సను వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన 46 సంవత్సరాల మహిళ గత కొంతకాలంగా కడుపు కుడివైపున తీవ్రమైన నొప్పితో బాధపడుతూ గ్లాడ్ బ్లాడర్లో 14 మిల్లీమీటర్ల రాయితో ఆసుపత్రిలో చేరారు.గురువారం వైద్యులు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం అధునాతన లాప్రోస్కోపిక్ విధానంలో డా. అమర సింహా రెడ్డి (లాప్రోస్కోప్ సర్జన్) ఆధ్వర్యంలో లాప్రోస్కోపిక్ కొలాసిస్టెక్టమీ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు.ఈ శస్త్రచికిత్సలో డా. సాయి ప్రసాద్, డా. విష్ణు చంద్రిక, డా. కృష్ణవేణి, డా. రామం తదితర వైద్యులు పాల్గొన్నారు. విజయవంతమైన శస్త్రచికిత్సలో పాల్గొన్న వైద్య బృందాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా డాక్టర్ కె. శ్రీధర్ మాట్లాడుతూ, పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక వైద్య సాంకేతిక పరిజ్ఞానంతో ఎన్నో క్లిష్టమైన శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## గుంటుపల్లి చెరువు తాండ వివాహిత అదృశ్యం

**కేసు నమోదు చేసిన పోలీసులు.**



**ఎల్లారెడ్డిపేట జనవరి 8( ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండలంలోని గుంటుపల్లి చెరువు తండా చెందిన ఎస్టీ లంబాడా మాలోజి సునీత భర్త రమేష్ అనే వివాహిత నాలుగు సంవత్సరాల క్రితం భర్త చనిపోయిన ఇంటి వద్దనే ఉంటుంది కాగా ఈనెల ఏడవ తేదీ బుధవారం రోజున రాత్రి 8 గంటలకు సునీత కనిపించకుండా పోయిందని చుట్టుపక్కల బంధువులకు ఇండ్లలో వెతికి జాడ తెలియ రాలేదని తల్లి భూక్య మంగవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు.

# పెండింగ్ వీ-హబ్ భవన పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**రంగంపల్లి లోని వీ-హబ్ నూతన భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జనవరి-08:-** వీ-హబ్ భవన పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలంలోని రంగంపల్లి లో నూతనంగా నిర్మిస్తున్న వీ-హబ్ భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నూతన వీ-హబ్ పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన శిక్షణ, అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించేలా వీ-హబ్ భవనాన్ని నిర్మిస్తున్నామని, దీని ద్వారా జిల్లాలో మహిళలకు చాలా మేలు చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు.వీ-హబ్ కేంద్రంలో మహిళలకు శిక్షణ అందించేందుకు అవసరమైన ఫర్నిచర్, పరికరాలకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారుఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ పవన్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్యదర్శులు వంద శాతం పనులు వసూలు చేయాలి

**పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య**



**మంథని, జనవరి 08 (ప్రజాజ్యోతి):** గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో వంద శాతం పనులు వసూలు పూర్తి చేయాలని పెద్ద పెల్లి జిల్లా పంచాయతీ అధికారి వీరబ్రహ్మయ్య ఆదేశించారు. గురువారం మంథని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవో కంకణాల శ్రీజా రెడ్డి అధ్యక్షతన గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఒ వీరబుచ్చయ్య మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్యం నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరించాలని, సేకరించిన చెత్తను సిగ్రిగేషన్ షెడ్లల్లో వేరు చేయాలన్నారు. గ్రామ సభలు నిర్వహించాలని, గ్రామపంచాయతీ రికార్డుల నిర్వహణ ఎప్పటికప్పుడు సక్రమంగా చేయాలని, సిటిజన్ పోర్టల్ అప్డేట్ చేయాలని అన్నారు. మంథని ఎంపీడీవో కంకణాల శ్రీజారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమీక్ష సమావేశంలో మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

**సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో నెలలో 100 ఇండ్లు ప్రారంభానికి సిద్ధం చేయాలి**

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల 8 వార్డ్ లో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన**





**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జనవరి ఉ 08 (ప్రజాజ్యోతి):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 8వ వార్డ్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను గురువారం ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు.వార్డ్ లోని బదుగు లక్ష్మ, బదుగు బాబు సునీత, కత్తెర లక్ష్మ, బదుగు ప్రియాంక ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటుండగా ఇంచార్జి కలెక్టర్ వెళ్లి లబ్దిదారులతో మాట్లాడారు. ఇల్లు ఎప్పుడు మొదలు పెట్టారు ప్రభుత్వ సహాయం అందుతుందా తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 808 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని, వాటిలో 554 ఇండ్లకు ముగ్గు పోశారని, 461 ఇండ్లు బేస్ మెంట్ లెవెల్, 326 గోడల లెవెల్ లో, 250 స్లాబ్ లెవెల్ లో ఉన్నాయని ఇంచార్జి కలెక్టర్ వెల్లడించారు. ముగ్గు పోసిన వారితో పనులు మొదలు పెట్టించాలని, బేస్మెంట్ వరకు పూర్తి చేసిన వారిని గోడల వరకు, అక్కడి నుంచి స్లాబ్ లెవెల్ కు, తుది దశ పనులు పూర్తి చేసేలా.. ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో స్లాబ్ లెవెల్ లో ఉన్న ఇండ్లలో ఈ నెలలో 100 పూర్తి చేసి, గృహ ప్రవేశానిక సిద్ధం చేయాలని ఆదేశించారు. లబ్దిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని, నూతన గృహ ప్రవేశానికి తాను హాజరు అవుతానని తెలిపారు. మున్సిపల్, హౌసింగ్, వార్డ్ అధికారులు ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని నిత్యం పరిశీలించాలని సూచించారు. లబ్దిదారులకు ఇటుకులు ఇతర సామగ్రి అందుబాటులో ఉండేలా.. సరైన ధరకు వచ్చేలా హౌసింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని ఆదేశించారు. పురోగతిలో ఉన్న ఇండ్ల ఫోటోలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో అప్ లోడ్ చేయాలని సూచించారు.పరిశీలనలో హౌసింగ్ పీడీ శంకర్, మున్సిపల్ కమిషనర్ ఖాదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణపల్లిలో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి) జనవరి 8:** ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించేందుకు గురువారం ఉదయం పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలోని రైతు వేదికలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ, జిల్లా సహకార శాఖలు, తిరుమల ఆయిల్ కంపెనీ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర ఉత్పత్తి కమిషనర్, కార్యదర్శి ఆదేశాల మేరకు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయిల్ పామ్ కంపెనీ సీఈవో కేశవ్ కళ్యాణ్ మాట్లాడుతూ, వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ పంట సాగు రైతులకు లాభదాయకమని తెలిపారు. రైతులకు మార్కెటింగ్ సమస్యలు లేకుండా 10 కిలోమీటర్ల పరిధిలోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. గెలలు కొనుగోలు చేసిన రెండు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తామని స్పష్టం చేశారు. అలాగే శ్రీరాంపూర్ మండలం పెద్దరత్పల్లె గ్రామంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామంలో ఏర్పాటు చేసిన ఆయిల్ పామ్ నర్సరీలో నాణ్యమైన మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, ఆయిల్ పామ్ పంట సాగుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాలను వివరించారు. ఆయిల్ పామ్ సాగును విస్తరించి రైతుల ఆదాయాన్ని పెంచేందుకు అనుబంధ శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి. శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, హార్టికల్చర్ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, పీఏసీఎస్ అధికారులు, ఆయిల్ పామ్ కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

# గురుకులాల్లో ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలి


**ఎన్ఎస్ యు ఐ సిరిసిల్ల వర్కింగ్ ప్రెసిడెంట్:మీడిదొడ్డి భానుకుమార్**



**ముస్తాబాద్, జనవరి 8( ప్రజా జ్యోతి ):**రాష్ట్రంలోని గురుకుల విద్యాలయాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైనట్లు ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ భాను కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హత కలిగిన విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గురుకుల ప్రవేశాల కోసం ఆన్లైన్ దరఖాస్తు ప్రక్రియ జనవరి 21 వరకు కొనసాగుతుందని, అలాగే ఫిబ్రవరి 21న తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. గురుకులాల్లో నాణ్యమైన విద్యతో పాటు వసతి, భోజనం పూర్తిగా ఉచితంగా అందించబడుతుందని పేర్కొన్నారు. ప్రవేశాలకు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు తప్పనిసరిగాఫోటో, ఆధార్ కార్డ్, కుల ధ్రువీకరణ పత్రం (కాస్ట్ సర్టిఫైట్), ఆదాయ ధ్రువీకరణ పత్రం (ఇన్కమ్ సర్టిఫిట్) వంటి అవసరమైన సర్టిఫైట్లు తీసుకొని, తమకు దగ్గరలో ఉన్న మీ సేవ కేంద్రానికి గాని లేదా ఆన్లైన్ కేంద్రానికి గాని వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని భాను మనవి చేశారు. గడువు ముగిసేలోగా దరఖాస్తు పూర్తి చేసి, ఫిబ్రవరి 21న జరిగే ప్రవేశ పరీక్షకు సిద్ధంగా ఉండాలని విద్యార్థులను ఆయన కోరారు. ఈ విలువైన అవకాశాన్ని ప్రతి అర్హత విద్యార్థి తప్పకుండా వినియోగించుకోవాలని విజ్ఞప్తి

# కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి

**సాధన సమితి అధ్యక్షులు పరశురాం**



**ధర్మారం జనవరి8(ప్రజాజ్యోతి న్యూస్):**
కరెన్సీనోట్లపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో ముద్రించాలని డిమాండ్ చేస్తూ కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు జేరిపోతుల పరుశురాం కోరారు.ఈ సందర్భంగా గురువారం జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి ఆధ్వర్యంలో ధర్మారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద విలేకరులతో మాట్లాడారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ కమిటీ ఆధ్వర్యంలో పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న క్రమంలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచంద్రంను కలిసి కరెన్సీపై అంబేద్కర్ ఫోటో ముద్రించేందుకు కృషి చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఆయన వెంటనే స్పందిస్తూ ఆర్బిఐ గవర్నర్,కేంద్ర ఆర్థిక శాఖ వ్యవహారాల మంత్రికి లేఖ రాయడం జరిగిందన్నారు. ఇట్టి విషయం అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ కమిటీకి మెయిల్ ద్వారా,రిజిస్టర్ పోస్టు ద్వారా మనకు పంపించారన్నారు.ఈ సందర్భంగా ఎస్సీ కమిషన్ సభ్యునికి కృతజ్ఞతలు తెలిపారు.ఆర్థిక వ్యవహారాల శాఖ పరిశీలన చేసి ఇది న్యాయమైన కోరిక అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని తెలిపారు.దీనిని కేంద్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల లో ఉన్న మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు అమలు చేయాల్సిందేనని కోరారు.కానీ ఇంతవరకు కరెన్సీపై అంబేద్కర్ ఫోటో ముద్రించడం లేదు.అందువల్ల మార్చి 5న ఢిల్లీ పై దండోరా కార్యక్రమం నిర్వహించ నున్నట్లు తెలిపారు.ఏప్రిల్ 2026న జరిగే అంబేద్కర్ జయంతోత్సవ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ ఈ అంశాన్ని అమలు చేసే విధంగా మాట్లాడి సపోర్టు చేయాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి,ఎర్రగుంటపల్లి సర్పంచ్ దూడప్రియాంక తిరుపతి,కొత్తూరు మాజీ సర్పంచ్ మద్దెల నరసయ్య.నాయకులు సుంచు మల్లేశం,నేరువట్ల మహేందర్, నేరువట్ల రవి,బొల్లి నందయ్య, పుల్ల కొల్ల లింగమూర్తి, ఇరుగురాల రాజనర్సయ్య, బొల్లి రాజం,సంఘోమ్ రాజ్ కుమార్,తీగుట్ల ప్రణయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న బాధితున్ని పరామర్శించిన

**మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్.**

**కాల్వ శ్రీరాంపూర్ జనవరి 8 (ప్రజా జ్యోతి):**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కూనారం గ్రామానికి చెందిన నారగోని రాములు. తాటి చెట్టు పై నుండి పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. పెద్దపల్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధితున్ని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ గురువారం రోజున పరామర్శించారు. డాక్టర్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.



# వాహనం నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలి

**రోడ్డు భద్రతపై బైక్ ర్యాలీ నిర్వహణ- హుజురాబాద్ ఎంవిఐ కంచి వేణు**



**జమ్మికుంట, జనవరి08 ( ప్రజాజ్యోతి ):**
రోడ్లపై వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు ఖచ్చితంగా పాటించాలని హుజురాబాద్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ ధరించడం, సీటు బెల్టు పెట్టుకోవడం తదితర భద్రతా నియమాలు పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవన్నారు. ప్రతి ఒక్క వాహనదారునికి తాను, తన కుటుంబం ఎంత ముఖ్యమో మన ఎదురుగారోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగముగా బైక్ ర్యాలీ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా భారతదేశవ్యాప్తంగా రోడ్డు భద్రతపై అవగాహన పెంచడానికి అనేక బైక్ ర్యాలీలు మరియు కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా ప్రతి ఒక్కరూ రహదారి భద్రతపై కనీస అవగాహన కలిగి ఉండాలని హుజురాబాద్ వాహనముల తనిఖీ అధికారి కంచి వేణు పేర్కొన్నారు.ముఖ్య ఉద్దేశ్యం రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడం, బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌ను ప్రోత్సహించడమని అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని ర్యాలీల ద్వారా అవగాహన కల్పించారు. .అతివేగం నివారించడం, సీట్ బెల్ట్ ధరించడం, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకపోవడం వంటి నియమాలపై నినాదాలు విద్యార్థుల భాగస్వామ్యం చేసి వారి ద్వారా ప్రజల్లో మార్పు తీసుకురావడానికి కృషి చేస్తున్నారు.కార్యక్రమాల్లో భాగంగా అధికారులు రోడ్డు భద్రత ప్రతిజ్ఞలు చేయిస్తూ, ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం డాక్టర్ పుల్లూరి సంపత్ రావు, మూసిపట్ల తిరుపతి రెడ్డి, బెన్ని, బుర్ర నర్సయ్య, టీపీటీఎల్ఏ అధ్యక్షుడు రహమాన్ ఖాన్,అంకూస్,కృష్ణారెడ్డి,ప్రైవేటు టీచర్స్, రవాణా శాఖ కానిస్టేబుల్స్ కత్తులు నాగరాజు, బుర్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్**



**సుల్తానాబాద్ జనవరి 8 ( ప్రజా జ్యోతి) :**
వాహనదారులు ప్రమాదాల నివారణకు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ సూచించారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం మండల న్యాయ సేవాధికార సంస్థ, ట్రాఫిక్ పోలీసులు, జిల్లా రవాణా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక కోర్టు నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్జి గణేశ్ మాట్లాడుతూ మద్యం సేవించి, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు చోటుచేసుకుని ప్రాణనష్టం సంభవిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాల్లో మరణిస్తే కుటుంబాలు ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.ర్యాలీ అనంతరం హెల్మెట్ ధరించిన వాహనదారులకు గులాబీ పువ్వులు అందించి అభినందించారు. అలాగే మున్సిపల్ కార్మికులకు హెల్మెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, ఏజీపీ దూడం ఆంజనేయులు, జిల్లా రవాణా అధికారి రంగారావు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు శివ స్వప్న, మసూద్ ఆలీ, ట్రాఫిక్ సీఐ అనిల్, పోలీస్ సీఐ సుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమేష్, న్యాయవాదులు మాదూరి ఆంజనేయులు, ఒడ్నాల రవీందర్, సామల రాజేంద్ర ప్రసాద్, ఆవుల శివకృష్ణ, రవికిరణ్, స్నేహ, పృధ్వీతో పాటు పోలీస్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**కాల్వ శ్రీరాంపూర్ జనవరి 8 (ప్రజా జ్యోతి):**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మడిపల్లి. మడిపల్లి కాలనీ. ఊసన్నపల్లె. పందిళ్ళ .మీర్జంపేట్ .తారుపల్లి పెద్దరా తూపల్లి. మొట్లపల్లి.తదితర గ్రామాల్లో గల పాఠశాలలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం రోజున ఆకస్మిక తనిఖీ చేశారు .పాఠశాలల్లో గల సమస్యలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. తారుపల్లి గ్రామ సర్పంచ్ స్వరూప కనీస వసతులు లేవు అని ఆయన దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన .నాలుగు లక్షల 50 వేల రూపాయల నిధులను వెంటనే మంజూరుకు ఆముదించారు. మోట్లపల్లి గ్రామంలో గల పెర్టిలైజర్ షాపును తనిఖీ చేశారు. సమస్యలు తెరుపగానే స్పందించి నిధులు మంజూరు చేసిన కలెక్టర్కు మండల విద్యాధికారి సిరిమల మహేష్ తారుపల్లి సర్పంచ్ స్వరూప ఉపాధ్యాయులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు మండల కేంద్రంలో గల సింగిల్ విండో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న .యూరియా గోదామును ఆయన పరిశీలించారు. శానిటేషన్ కార్యక్రమాన్ని ప్రతిరోజు నిర్వహించి శుభ్రంగా ఉంచాలని ఆయన సిబ్బందికి ఆదేశించారౌఇందిరమ్మ పథకంలో నిర్మిస్తున్న ఇండ్లను త్వరితగతంగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కలికోట రామ్మోహన చారౌఎంపీ ఓ మహమ్మద్ హరిప్ మమ్మద్. వివిధ గ్రామాల సెక్రటరీలు. సర్పంచులు .తదితరులు పాల్గొన్నారు.

# కన్నాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

## లయన్స్ క్లబ్ ఆఫ్ వాసవి, గోదావరిఖని దాతృత్వానికి ప్రశంసలు



**మంథని, జనవరి 08 (ప్రజాజ్యోతి):** మంథని మండలంలోని కన్నాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ వాసవి, గోదావరిఖని ఆధ్వర్యంలో గురువారం స్కూల్ బ్యాగుల పంపిణీ చేశారు. సుమారు 40 వేల రూపాయల విలువైన స్కూల్ బ్యాగులను విద్యార్థులకు అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను గుర్తించి, ప్రభుత్వం అందించే సహాయానికి తోడు వారి ఇతర విద్యా అవసరాలను తీర్చేందుకు లయన్స్ క్లబ్ ఆఫ్ వాసవి ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కానుగంటి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల విద్యాభ్యాసం సాఫీగాసా గేందుకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి లయన్ కొమురవెల్లి రోహిత్ స్పాన్సర్‌గా వ్యవహరించగా, లయన్ కొమురవెల్లి రాహుల్, లయన్ కోదాటి ప్రవీణ్, లయన్ జై ప్రకాష్ పాల్గొని విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమం అనంతరం లయన్స్ క్లబ్ ప్రతినిధులను పాఠశాల ఉపాధ్యాయ బృందం పైడిద్య రాజు, రాధిక, సావిత్రి, శ్రీలత, వెంకటేశ్వర్లు, సంపత్, మధు ఘనంగా సన్మానించారు.

# పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ



**కథలాపూర్, జనవరి 8(ప్రజాజ్యోతి):** స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డివిజనల్ పోలీస్ ఆఫీసర్ అద్దూరి రాములు అన్నారు. గురువారం కథలాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ తన సిబ్బందితో గౌరవ వందనం చేశారు. అనంతరం స్టేషన్‌లోని జనరల్ డైరీ, కేసుల నమోదు విధానం, డ్యూటీ రోస్టర్, సిబ్బంది హాజరు పట్టికలను, ఫిర్యాదుల స్వీకరణ విధానం, పెండింగ్ కేసుల వివరాలు, సీసీటీవీ వ్యవస్థ, ఆయుధాల గదిని డీఎస్పీ పరిశీలించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను తక్షణమే నమోదు చేసి న్యాయసమ్మతంగా పరిష్కరించాలన్నారు. మహిళలు, పిల్లలు, వృద్ధులకు సంబంధించిన కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా బీట్ పోలీసింగ్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, గ్రామాలుఉకులనీల్లో నిరంతర గస్తీ నిర్వహించాలని ఆదేశించారు. నేరాల నివారణలో ముందస్తు చర్యలు తీసుకోవాలని, అనుమానితులపై నిఘా పెంచాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. స్టేషన్ పరిధిలోని శాంతి భద్రతల పరిస్థితిపై సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించిన డీఎస్పీ, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విధులను నిజాయితీగా, బాధ్యతాయుతంగా నిర్వర్తించే సిబ్బందిని అభినందించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సురేష్ బాబు, సబ్ ఇన్‌స్పెక్టర్ నవీన్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాగృతి విద్యా విహార్ విద్యార్థుల సంక్రాంతి సందడి

## -అంగరంగ వైభవంగా పొలం బడిబాట



**జగిత్యాల రూరల్, జనవరి 08,ప్రజాజ్యోతి:** జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా జాగృతి విద్యా విహార ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన పొలం బడిబాట కార్యక్రమం కనువిందుగా సాగింది. మన సాంస్కృతి సంప్రదాయలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో పాఠశాల యజమాన్యం ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించింది ఈ కార్యక్రమన్నీ మాజీ ఎంపీపీ జంగిలి రాజిరెడ్డి ప్రారంభించి గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి విద్యార్థులు ఉపాధ్యాయులు భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో పూరవీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో విద్యార్థుల ఉత్సాహం ఉరకలేసింది. అనంతరం ఏర్పాటుచేసిన భోగి మంటల కార్యక్రమంలో అందరూ పాల్గొని పాత జ్ఞాపకాలను వీడి కొత్త వెలుగులు వైపు సాగాలని ఆకాంక్షించారు. మాజీ జెడ్పిటిసి జంగిలి సత్యమ్మ,పాఠశాల ప్రిన్సిపల్ జంగిలి తిరుపతి నేతృత్వంలో విద్యార్థులు పొలాల్లోకి వెళ్లి ప్రకృతిలో మమేకమయ్యారు వ్యవసాయంపై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన ఈ పొలంబడి బాట పిల్లలకు కొత్త అనుభూతిని అందించింది. సాంప్రదాయ దుస్తులు చిన్నారులు చేసిన సందడి గ్రామంలో పండుగ వాతావరణాన్ని ముందే తీసుకొచ్చింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జంగిలి తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు మన మూలమైన వ్యవసాయం, పొలం బాడిబాట విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. పంటలు పండించే విధానం రైతు కష్టం, ప్రకృతి ప్రాముఖ్యతను పండుగ విశిష్టతలను తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఫోన్ శెట్టి మహేష్, ఉప సర్పంచ్ మారిశెట్టి లక్ష్మణ్, వార్డ్ నెంబర్స్ గర్వందుల కళ్యాణి జలంధర్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడమున్సిపల్ ఎన్నికలలో బీజేపీజెండా ఎగురాలి



**వేములవాడజనవరి, 8:(ప్రజాజ్యోతి.** కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసిగురువారం రోజున రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో వేములవాడ మునిసిపల్స్ స్థానం గురించి ఎన్నికల్లో ప్రణాళిక ప్రకారం వేములవాడ మున్సిపల్ పీఠం దక్కేల అన్ని విధాలా చర్చించిన, రాష్ట్రనాయకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీసర్పంచ్ సీనియర్,రాజకీయ నాయకుడు ఎర్రం. మహేష్, ఇట్టి కార్యక్రమం లో మాజీ సెస్ ఛైర్మెన్ అల్లాడి రమేష్, లింగంపల్లి శంకర్, ఏరెడ్డి రాజిరెడ్డి, ఈర్లపెల్లి హరీష్, సార్ల చారి పాల్గొన్నారు.

# సేవాభావమే నిజమైన విజయానికి మార్గం

## నరహరి ఐఏఎస్

**వీణవంక,జనవరి 8,(ప్రజాజ్యోతి ):** వీణవంక మండలం వాలభాపూర్ గ్రామానికి చెందిన ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గుణ సాగర్ భోపాల్ లో ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు



పరికిపండ్ల నరహరి ఐఏఎస్‌ను తన నివాసం లో మర్యాదపూర్వకంగా కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నరహరి ఐఏఎస్ మాట్లాడుతూ, సమాజంలో ప్రతి పేదవాడికి పెద్దన్నలా నిలబడి సేవ చేయాల్సిన బాధ్యత మనందరిదేనని అన్నారు. అలా పనిచేసినప్పుడే మన లక్ష్యాలు, ఆశయాలు సాకారమవుతాయని స్పష్టం చేశారు. పేదల అభ్యున్నతి కోసం ఆలయ ఫౌండేషన్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొంటూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు.

# ఆర్టీసీ రిటైర్డ్ కార్మికుల సంక్షేమానికి కృషి

## -జోనల్, జిల్లా గౌరవాధ్యక్షుడు ఒరుగంటి రమణారావు.

## -టి ఎస్ ఆర్ టి సి రిటైర్డ్ ఉద్యోగుల డైరీ ఆవిష్కరణ

**జగిత్యాల టౌన్, జనవరి 08,ప్రజాజ్యోతి:** జగిత్యాల ఆర్టీసీ రిటైర్డ్ కార్మికుల సంక్షమానికి



తనవంతు కృషి చేస్తానని జోనల్, జిల్లా గౌరవాధ్యక్షుడు ఒరుగంటి రమణారావు అన్నారు. 2026 జనవరి 08 గురువారం రోజున టి ఎస్ ఆర్ టి సి రిటైర్డ్ ఉద్యోగుల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2026 డైరీని ఆయన ఆవిష్కరించారు. గౌరవ అధ్యక్షుడు ఒరుగంటి రమణారావు ముఖ్య అతిథిగా పాల్గొనగా, రిటైర్డ్ టిఎస్ ఆర్టీసీ జిల్లా కమిటీ అధ్యక్షుడు కమటాల రవీందర్ ఆధ్వర్యంలో డైరీని ఆవిష్కరించారు. జగిత్యాల పట్టణంలోని ఎల్ జి గార్డెన్లో జరిగిన ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కె హెచ్ పి రావు, ప్రధాన కార్యదర్శిగా జే రాజేశం, జాయింట్ సెక్రటరీగా యం ఏ హకీమ్, కోశాధికారిగా యం ఎల్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా జే దేవయ్య, వి మురళీధర్, అసిస్టెంట్ సెక్రెటరీలుగా బి ఎల్ నర్సయ్య, జనార్దన్, పబ్లిసిటీ, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా ఎస్ ఆర్ రావు, జవహర్ లాల్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కస్తూరి సుధాకర్, రాష్ట్ర కార్యదర్శి సురేందర్ రావు తో పాటు జోనల్ అధ్యక్షుడు తొగిటి గంగాధర్, పల్లెర్ల ప్రభాకర్, వేముల కిషన్ రావు, ఎస్ డి తయార్, వెంకట్రావుతో పాటు పెద్ద సంఖ్యలో రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఉన్నత పాఠశాల ను సందర్శించిన ప్రత్యేక పరిశీలక బృందం

**పాఠశాల నిర్వహణ,ఉపాధ్యాయుల పనితీరును చూసి,సంతృప్తి వ్యక్తం చేసిన పరిశీలక బృందం**



**ఎండపల్లి,జనవరి 8, (ప్రజాజ్యోతి)**: ఎండపల్లి మండల కేంద్రంలోని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను, జిల్లా విద్యాశాఖాధికారి నియమించిన ,నోడల్ అధికారి,అబ్దుల్ హమీద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పరిశీలన బృందం పాఠశాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్శనలో భాగంగా, పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ఉదయ సాయంత్రం ప్రత్యేక తరగతుల నిర్వహణ తీరును, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, విద్యార్థులకు వివిధ కార్యక్రమాల్లో అందిస్తున్న నాణ్యమైన విద్యను పాఠశాల నిర్వహిస్తున్న సైన్స్ ప్రయోగాలను, గ్రంథలయ నిర్వహణ తీరును పరిశీలించడం జరిగింది.అలాగే ఉపాధ్యాయుల బోధన శైలిని బృంద సభ్యులు పరిశీలించి,సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది.నిర్మాణాత్మక సూచనలు చేయడం జరిగింది. మధ్యాహ్నం నోడల్ అధికారి అబ్దుల్ హమీద్ తమ పరిశీలనలో గమనించిన అంశాలను ప్రత్యేక ఉపాధ్యాయ సమావేశంలో వివరిస్తూ, పాఠశాల ఆవరణ ప్రశాంతతతో ఆహ్లాదకరమైన వాతావరణంతో నేర్చుకోవడానికి అత్యంత అనుకూలతతో ఉందని ఉపాధ్యాయుల పనితీరు, వివిధ రికార్డుల నిర్వహణ, విద్యార్థుల నేర్చుకునే రీతి బాగున్నాయని, మధ్యాహ్న భోజన పథకం రుచికరంగా నాణ్యత ప్రమాణాలతో కూడుకొని ఉందని ప్రత్యేకంగా సంతృప్తిని వ్యక్తపరుస్తూ ,రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 10వ తరగతి విద్యార్థులు అందరూ ఉన్నతశ్రేణిలో 100% ఉత్తీర్ణత సాధించాలని తెలియజేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు చక్కని మార్గదర్శనం చేయాలని హితవు పలికారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉపాధ్యాయులు అన్నీ తామై, వారిలో నైతిక విలువలు సామాజిక స్పృహను కూడా పాఠ్యాంశ బోధనలో భాగంగా రంగరించి వివరించాలని తెలిపారు. బృంద పరిశీలనలో పరిశీలన సభ్యులు విజయ్, చుక్కయ్య,అంతేకాక నోడల్ అధికారి అబ్దుల్ హమీద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ ,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## జగిత్యాల ప్రెస్ క్లబ్ టియుడబ్ల్యూజె ( ఐజెయూ)
## నూతన కార్యవర్గానికి పాలాస సహస్ర వేయి లింగాల ఆలయంలో ఆశీర్వచనం




**జగిత్యాల రూరల్, జనవరి 08, ప్రజాజ్యోతి**: జగిత్యాలలో నూతనంగా ఎన్నికైన టియూడబ్ల్యూజె (ఐజెయూ) అనుబంధ జగిత్యాల పట్టణ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులను సహస్ర వేయి లింగాల ఆలయ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా ఆలయానికి ఆహ్వానించినారు.ఈ నేపథ్యంలో ఆలయంలో వేద బ్రాహ్మణుల చేత ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కార్యవర్గ సభ్యులందరికి ఆ సంఘ బాధ్యులు శుభాకాంక్షలు తెలిపి,వేద బ్రాహ్మనులచే ఆశీర్వచనాలు, స్వామి వారి ప్రసాదాలు అందించి, ఆలయ ట్రస్టీ, చైర్మన్ నలమాసు గంగాధర్, మేనేజింగ్ డైరెక్టర్ కొయ్యడ రమేష్, ట్రెజరర్ కొయ్యడ శేఖర్, కార్యవర్గ సభ్యులు తిరుపతి గౌడ్, చంద్ర శేఖర్ లు కండువాలు కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షలు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్, ఉపాధ్యక్షలు శనిగరపు శ్రీనివాస్,కోశాధికారి బోయిని పల్లి శ్రీధర్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కడార్ల రంజిత్ కుమార్, సంయుక్త కార్యదర్శి గాజుల మహేష్, కార్యవర్గ సభ్యులు నీరటి గంగాధర్, ఎల్ల క్రాంతి కుమార్, సామ మహేష్ ,కట్కూరి సంతోష్, ఎండి సాబేర్ అలీ లు పాల్గొన్నారు.

# బౌద్ధ పతాకం మానవ విముక్తికి ప్రతీక

**సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. మార్షల్ దుర్గం నగేష్**



**ఎన్టిపిసి, (ప్రజా జ్యోతి), జనవరి 8**: బౌద్ధ పతాకం కేవలం ఒక మత చిహ్నం కాదని, మానవ విముక్తి, సమానత్వం, శాంతికి దారిచూపే సార్వత్రిక ప్రతీక అని సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. గురువారం బౌద్ధ పతాక దినోత్సవం సందర్భంగా పంచశీల జెండాను ఆవిష్కరించి పతాక విశిష్టతను వివరించారు, కరుణ, జ్ఞానం, శీలలే భారత సమాజానికి నేటికీ అత్యవసరమైన విలువలని స్పష్టం చేశారు.బుద్ధుని జ్ఞానోదయం సందర్భంగా వెలిసిన కాంతిపుంజం ఆధారంగా రూపొందిన పంచశీల జెండా మానవత్వానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. 1885లో శ్రీలంకలో రూపుదిద్దుకున్న ఈ జెండాకు 1950లో అంతర్జాతీయ బౌద్ధ మహాసభలో ప్రపంచవ్యాప్త ఆమోదం లభించిందన్నారు. పంచశీల జెండాలోని ఐదు రంగులు శాంతి, త్యాగం, ధైర్యం, నిర్మలత్వం, ఐక్యత వంటి జీవన విలువలను బోధిస్తాయని వివరించారు.అదేవిధంగా, 1880 జనవరి 8న సమాన వివాహాలకు ముంబై హైకోర్టు చట్టబద్ధత కల్పించడం పూలే విప్లవానికి న్యాయ ముద్రగా నిలిచిందని డా. నగేష్ తెలిపారు. మహాత్మా జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక సమాజ్, వివాహ వ్యవస్థను మతాధికారాల పట్టు నుంచి విముక్తం చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగిందన్నారు.నేటి కాలంలో వర్గవివక్ష, ద్వేషం, హింస పెరుగుతున్న నేపథ్యంలో బుద్ధుడు చూపిన కరుణ మార్గం, పూలే ప్రతిపాదించిన సమానత్వ భావన మరింత ప్రాసంగికమని ఆయన పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం జనవరి 8ను సామాజిక విముక్తి, మానవ హక్కుల విజయ దినంగా గుర్తుచేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్, సమతా ఫౌండేషన్ సభ్యులు దుర్గం ప్రమీల నగేష్, చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, దుర్గం వెంకట నరసయ్య, గన్న మహేష్, ఇందారపు అరుణ్ తదితరులు పాల్గొన్నారు

## భీమారం మండలంలో మోడీ గిఫ్ట్ విజయవంతం



**భీమారం డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి )**: కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గంలో విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రోత్సాహం అందించాలనే సంకల్పంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంభించిన "మోడీ గిఫ్టు కార్యక్రమం భీమారం మండలంలో విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో భాగంగా గోవిందారం, ఈదుల లింగంపేట,భీమారం, మన్నెగూడెం, వెంకట్రావుపేట గ్రామాలకి చెందిన 10వ తరగతి విద్యార్థులకు సైకిళు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ విద్యార్థులకు స్వయంగా సైకిళ్లు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ వికాస్ మాట్లాడుతూ, కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని విద్యార్థులు చదువులో వెనుకబడకుండా ముందుకు సాగాలన్నదే కేంద్ర మంత్రి బండి సంజయ్ గారి లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు పాఠశాలలకు చేరుకునే సమయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా అమలు చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శివ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, మధుకర్, సర్పంచులు ఉమారాణి , నివేదిత – మనోజ్ రెడ్డి, సుప్రియ, గంగరాజు, లచయ్య ,శ్రీనివాస్, మేడిపల్లి మండల అధ్యక్షలు సురేష్, మాజీ మండల అధ్యక్షలు ముంజ శ్రీనివాస్,వెంకట్రావుపేట మాజీ సర్పంచ్ జగన్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎస్ ఎన్ రెడ్డి,జలపతి రెడ్డి,మండల ఏంఈవో మధుసూదన్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


## గోడౌన్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**-రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు**



**జగిత్యాల టౌన్,జనవరి 08,ప్రజాజ్యోతి**:జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ లో నూతనంగా నిర్మిస్తున్న గోడౌన్ నిర్మాణ పనులను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు 2026 జనవరి 08 గురువారం రోజన తనిఖీ చేశారు.పనుల ప్రగతిని ప్రతిరోజూ నివేదించాలని కూడా ఆదేశించారు అలాగే నిర్మాణ పనులు మరింత వేగంగా జరిగేలా కార్మికుల సంఖ్యను పెంచాలని సూచించారు.నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీపడకుండా నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు.

## వేగం పుంజుకున్న నాలుగు వరసల రోడ్డు పనులు



**వేములవాడ జనవరి, 8: ప్రజాజ్యోతి.**వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్ స్టాండ్ నుండి చెక్కపల్లి బస్ స్టాండ్ వరకు ఆరు వందల మీటర్ల దూరం చేపట్టిన నాలుగు వరుసల రోడ్డు విస్తరణ పనులు వేగం పుంజుకున్నాయి. తొమ్మిది కోట్ల ఆరువై అయిదు లక్షల అంచనా వ్యయం తో రెండేళ్ల క్రింద ప్రారంభం అయినా రోడ్డు విస్తరణ, ఆధునిక డ్రైనేజీ నిర్మాణంపనులు ఆగిపోగా నవంబర్ నెలాఖరులో తిరిగి ప్రారంబించారు. ప్రస్తుతం ఉన్నా తారు రోడ్డును తొలిగించే పనులు నడుస్తున్నాయి.

# న్యాయవాదులకు రక్షణ చట్టం రావాలి

**-మన హక్కులు మనం కాపాడుకోకపోతే మనుగడ ప్రశ్నార్థకమే-తెలంగాణ బార్ కౌన్సిల్ అభ్యర్థి వి.రఘునాథ్**




**జగిత్యాల టౌన్, జనవరి 08,ప్రజాజ్యోతి:** న్యాయం కోసం చట్ట బద్ధంగా పోరాటం చేసే న్యాయవాదులకే రక్షణ లేకుండా పోయిందని, న్యాయ వాదుల రక్షణ చట్టం తీసుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని హై కోర్టు సీనియర్ న్యాయవాది,హై కోర్ట్‌న్యాయవాదుల అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వి.రఘునాథ్ అన్నారు. తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులుగా పోటీ చేస్తున్న ఆయన గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని కోర్టుకు ఎన్నికల ప్రచారం నిమిత్తం విచ్చేశారు. జగిత్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాచకొండ శ్రీరాములు అధ్యక్షతన బార్ అసోసియేషన్ హాల్ లో ఆయన న్యాయవాదులతో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులతో పాటు జర్నలిస్టుల రక్షణ కోసం కూడా ప్రత్యేక చట్టాలు తీసుకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం, కోర్టు లలో మౌలిక వసతుల ఏర్పాటు కోసం, న్యాయవాదుల, పౌరుల హక్కుల సాధన కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. న్యాయవాదుల కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ఆరోగ్య భీమా, కనీస జీవిత బీమా పథకం అమలు అయ్యేలా పోరాటం చేస్తానని తెలిపారు. యువ న్యాయవాదులకు, మహిళా న్యాయవాదులకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కోర్టులలో తగు వసతుల ఏర్పాటుతో పాటు లైబ్రరీ లు ఏర్పాటు చేపిస్తామని పేర్కొన్నారు. న్యాయస్థానాలలో న్యాయ మూర్తులకు, న్యాయవాదులకు, కోర్టు లలో పని చేసే అధికారులు, సిబ్బందికి గల సమస్యలు, రాజ్యం పరంగా జరుగుతున్న తీర్పులపై పోరాటం చేద్దామన్నారు.తెలంగాణ బార్ కౌన్సిల్ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన పనులు, న్యాయ పోరాటం, హై కోర్టు తో సహా రాష్ట్రంలోని అన్ని కోర్టులలో గల సమస్యల పరిష్కారం కోసం, న్యాయవాదుల రక్షణ కోసం, న్యాయవాదుల హక్కుల సాధన కోసం, న్యాయ వృత్తికి సమాజంలో మంచి గుర్తింపు కోసం పోరాడుతూ అందరికీ అన్ని వేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని పేర్కొన్నారు. బార్ కౌన్సిల్ లో కూడా అనేక మార్పులు తీసుకొచ్చి, అందరికీ బార్ కౌన్సిల్ సేవలు అందించాలనే లక్ష్యం తోనే ఈ ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్ లో సీనియర్ న్యాయవాదులతో పాటు యువ, మహిళా న్యాయవాదులకు, సరైన గౌరవం దక్కేలా కృషి చేస్తానని అభయమిచ్చారు. అనంతరం కోరుట్ల, మెట్పల్లి బార్ అసోసియేషన్ లలో కూడా ఆయన బృందంతో స్వయంగా కలిసి తోటి న్యాయవాదుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయా సమావేశాలలో ఆయన మాట్లాడారు. జగిత్యాల, మెట్ పల్లి బార్ అసోసియేషన్ ల అధ్యక్షులు రాచకొండ శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి అందె మారుతి, బండ భాస్కర్ రెడ్డి, గోవిందుల రాజన్న, దామోదర్ రావు బిరుదుల లక్ష్మణ్, కరవత్తుల భూమయ్య, భూమి రమణ, కందుకూరి కృష్ణా రెడ్డి, పాదం తిరుపతి, పాదం హారిక, పాదం రాజేందర్, క్యాస రఘునాథ్,ఉమా మహేష్, మల్లేష్, బొల్లె రాజన్న, పసునూరి శ్రీనివాస్ తదితరుల తో పాటు అనేక మంది న్యాయవాదులు పాల్గొన్నారు.

## లక్ష కిలోమీటర్ల 'మా భూమి రథయాత్ర'లో బుగ్గారం మండలంలో డా. విశారదన్ పర్యటన

**-ఆరోగ్య ఉపకేంద్రంలో సౌకర్యాల లోపరౌ -ఉన్నత పాఠశాలలో నాలుగేళ్లుగా తాగునీటి కష్టాలు**

**-మంత్రి, కలెక్టర్‌లతో ఫోన్‌లో చర్చౌ -రాతపూర్వక హామీ ఇచ్చిన అధికారులు**



**బుగ్గారం,జనవరి 08(ప్రజాజ్యోతి):** లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర లో భాగంగా గురువారం బుగ్గారం మండలంలో పర్యటించిన డా. విశారదన్ మహారాజ్, ప్రజలు ఎదుర్కొంటున్న కీలక సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.మొదటిగా ఆయన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. సరైన వైద్య సౌకర్యాలు అవసరమైన పరికరాలు మందుల కొరత ఉండటంపై ఆందోళన వ్యక్తం చేశారు. గర్భిణీ స్త్రీలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సరైన పరీక్షలు, విశ్రాంతి సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు వాపోయారు.అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించిన డా. విశారదన్, అక్కడి విద్యార్థులు గత నాలుగు సంవత్సరాలుగా మామూలు బోర్ వాటర్‌ను తాగుతున్నారని తెలుసుకున్నారు. స్వచ్ఛమైన తాగునీరు లేక విద్యార్థులు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై స్పందించిన ఆయన, పాఠశాల ఆవరణలో విద్యార్థులతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ, బడుగు వర్గాల ప్రజలతో కలిసి నిరసన చేపట్టారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను నిరంతరం పోరాటం చేస్తానని స్పష్టం చేశారు.తాగునీటి సమస్య తీవ్రతను దృష్టిలో పెట్టుకుని డా. విశారదన్ మహారాజ్ ఫోన్ ద్వారా మంత్రి అడ్లూరి లక్ష్మణ్, జిల్లా కలెక్టర్‌లతో మాట్లాడి సమస్యను వివరించారు. దీనిపై వారు సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఎంపీడీఓ, ఎంఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ సమస్యను త్వరలో పరిష్కరిస్తామని అంతా వరకు తరగతి గదుల వద్ద మినరల్ వాటర్ ఏర్పాటు చేస్తామని రాతపూర్వకంగా హామీ ఇవ్వడం విశేషం.ఈ సందర్భంగా డా. విశారదన్ మహారాజ్ మాట్లాడుతూ,విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు, గర్భిణీ స్త్రీలకు సరైన వైద్య సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత. ఇవి మౌలిక హక్కులు. వాటి కోసం నా పోరాటం కొనసాగుతుంది అని అన్నారు.

## వేములవాడ, స్వచ్ భారత్ ప్రాధాన్యత పై అవగహన ర్యాలీ



**వేములవాడ జనవరి, 8: ప్రజాజ్యోతి.** వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి లో, కాయకల్ప,కార్యక్రమం లో భాగంగా గురువారం స్వచ్ భారత్ కార్యక్రమం ను నిర్వహించారు. ఆసుపత్రి ప్రాంగణంను శుభ్రం చేయడం తో పాటు పరిశుభ్యము పై సిబ్బంది కి అవగహన కలిపించారు. అనంతరం సిబ్బంది స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు, పట్టణ విధులలో ర్యాలీ నిర్వయించారు. ఇట్టి కార్యక్రమం లో సూపరిండెంట్, డాక్టర్ రవీందర్, డాక్టర్.పెంచలయ్య ,డాక్టర్ అనిల్,డాక్టర్ తిరుపతి, ఆయాలు నర్సులు, ఆశవర్కర్స్, తదితరులు పాలుగోన్నారుద.

## బి.సి. హాస్టల్‌లో పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు

**నూరు శాతం ఫలితాలే లక్ష్యం: డీఈఓ శారద**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,, జనవరి 8 (ప్రజా జ్యోతి):** పెద్దపల్లి జిల్లా రంగంపల్లి లోని బి.సి. బాయ్స్ హాస్టల్‌లో గురువారం పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని జిల్లా బి.సి. సంక్షమ శాఖ అధికారి జె. రంగారెడ్డి ప్రారంభించగా, జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద ముఖ్య అతిథిగా పాల్గొని తరగతులను ప్రారంభించారు.ఈ సందర్భంగా డీఈఓ శారద మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు సంకల్పం చేసుకోవాలని సూచించారు. ఇష్టంగా, ఏకాగ్రతతో చదివితే నూరు శాతం ఫలితాలు సాధించడం సాధ్యమని తెలిపారు.జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ పి.ఎం. షేక్ మాట్లాడుతూ, విద్యార్థి జీవితంలో పదో తరగతి తొలి మెట్టని, ఈ దశలో లక్ష్య సాధనపై దృష్టి పెట్టాలని అన్నారు. జిల్లా రిసోర్స్ పర్సన్స్, వివిధ సబ్జెక్టుల విషయ నిపుణులు చెప్పే అంశాలను శ్రద్ధగా నేర్చుకొని సందేహాలు నివృత్తి చేసుకోవాలని సూచించారు.జిల్లా బి.సి. వెల్ఫేర్ ఆఫీసర్ రంగారెడ్డి, అసిస్టెంట్ బి.సి. వెల్ఫేర్ ఆఫీసర్ వినోద్ కుమార్ విద్యార్థులకు పరీక్షలకు సంబంధించి పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా ఆంగ్లం సీనియర్ రిసోర్స్ పర్సన్ గడ్డం జగదీశ్వర్, ఆంగ్లంలో మంచి ఫలితాలు సాధించేందుకు కాంప్రహెన్షన్ ప్యాసేజెస్, సృజనాత్మక రచనలు, వ్యాకరణ అంశాలను ఉదాహరణలతో వివరించారు.అలాగే గణితం రిసోర్స్ పర్సన్ భరత్ రెడ్డి, ఫిజిక్స్‌లో సంజీవ్, జీవ శాస్త్రంలో సాధన, హిందీలో మంజుల, సైకాలజీ సెషన్‌లో సాదిక్ పాషా విద్యార్థులకు సమాధానాలు వ్రాయడంలో మెళకువలు నేర్పారు.ఈ ప్రేరణ తరగతులకు పెద్దపల్లి, ధర్మారం, ఓదెల, రామగుండం, సుల్తానాబాద్, జూలపల్లి మండలాలకు చెందిన బి.సి. హాస్టల్ విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో బి.సి. హాస్టళ్ల సంక్షమ అధికారులు రవీందర్, రమేష్, శంకర్, సింధుజ, మమత తదితరులు పాల్గొన్నారు.

## విధులు నిర్లక్ష్యం వహించిన రికార్డు అసిస్టెంట్ పి.లక్ష్మణ్ సస్పెండ్

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), జనవరి-08:** విధులలో నిర్లక్ష్యం వహిస్తున్న పెద్దపల్లి ఆర్డీవో కార్యాలయం రికార్డు అసిస్టెంట్ పి.లక్ష్మణ్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. పెద్దపల్లి ఆర్డీవో కార్యాలయంలో రికార్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న పి లక్ష్మణ్ పూర్తి నిర్లక్ష్యపు ధోరణితో వ్యవహరిస్తున్నారని, ఎటువంటి సమాచారం అందించకుండా విధులకు గైర్హాజరు కావడం, సమయ పాలన పాటించకపోవడం వంటివి గమనించి అనేక సార్లు మెమోలు, శోకస్ నోటీసుల ద్వారా హెచ్చరించినప్పటికీ ఎటువంటి మార్పు చెందకుండా అదే నిర్లక్ష్య ధోరణితో ఉన్నందున రికార్డ్ అసిస్టెంట్ ను సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు..

# పిల్లలో కనీస విద్యా ప్రమాణాలు పెంచేందుకు దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**జనవరి 31, ఫిబ్రవరి 5, ఫిబ్రవరి 23 కనీస విద్యా ప్రమాణాల పై మాక్ టెస్ట్**

**పాఠశాల తనిఖీ సమయంలో ప్రతి తరగతి గదిలో 3 విద్యార్థుల ప్రమాణాలు చెక్**

**ఉన్నత పాఠశాలలో 6వ తరగతి,7వ తరగతి విద్యార్థుల బేసిక్స్ పై స్పెషల్ క్లాస్**

**నిబంధనల ప్రకారం జనవరి 26 నాటికి పీఎం శ్రీ నిధులను వినియోగించాలి**

**విద్యా శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జనవరి-08:** పిల్లలో కనీస విద్యా ప్రమాణాలు పెంచేందుకు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విద్యా శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పాఠశాలలో విద్యా నాణ్యత పెంపొందించేందుకు మండల విద్యాశాఖ అధికారి, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్, విద్యా శాఖ జిల్లా ఉన్నతాధికారులు నిర్వహించే తనిఖీలు, తీసుకునే రివ్యూ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.పాఠశాలల తనీఖీ నిమిత్తం విద్యా శాఖ ఉన్నతాధికారులు వీక్లీ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని, ప్రతి మండలంలో నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం పాఠశాలల తనిఖీలను ప్రతి అధికారి కనీసం 80 శాతం పూర్తి చేయాలని అన్నారు. ప్రతి పాఠశాల తనిఖీ నాణ్యతతో ఉండాలని, చెక్ లిస్ట్ ప్రకారం ప్రతి అంశాన్ని పరిశీలించి పాఠశాల పర్యటన సంబంధించి రిపోర్టు తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు ఉండే విధంగా కృషి చేయాలని, పిల్లలు ప్రస్తుత విద్యా ప్రమాణాల స్థితిగతులను సరిగ్గా నమోదు చేయాలని అన్నారు. విద్యా ప్రమాణాలు సరిగ్గా లేకున్నా అంతా బాగుందని చూపేట్టేందుకు తప్పుడు వివరాలు ఇవ్వవద్దని అన్నారు.ప్రాథమిక విద్య మిడ్ లైన్ చెకింగ్ లో పెద్దపల్లి జిల్లా ప్రస్తుతం 17వ స్థానంలో ఉందని, తెలుగు రాయడం, చదవడం లో విద్యార్థులు చాలా వెనుకబడి ఉన్నారని, క్షత్రస్థాయి పర్యటన సందర్భంగా అధికారులు ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని పాఠశాల సిబ్బందికి తగు సూచనలు జారీ చేయాలని అన్నారు. జనవరి 31, ఫిబ్రవరి 5, ఫిబ్రవరి 23 నాడు 3 సార్లు ప్రాథమిక స్థాయి విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాల పై మాక్ టెస్ట్ నిర్వహించాలని, ప్రతి పరిక్షకు విద్యార్థులలో ఇంప్రూవ్మెంట్ ఉండే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. బట్టి పద్దతులలో కాకుండా పిల్లలకు విషయ పరిజ్ఞానం అందేలా పిల్లలను ఇంటరాక్ట్ చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన జరగాలని అన్నారు. పాఠశాలల తనీఖీకి సమయంలో అధికారులు ప్రతి తరగతి గదిలో కనీసం 3 విద్యార్థుల ప్రమాణాలను ర్యాండం గా చెక్ చేయాలని అన్నారు. గణితం ప్రమాణాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. తరగతి గదిలో ప్రతి రోజు గంట నుంచి రెండు గంటల వరకు పిల్లల రీడింగ్ స్కిల్స్, గ్రహణ శక్తి పెంచే విధంగా కార్యాచరణ చేపట్టాలని అన్నారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థులకు బేసిక్స్ దృఢంగా ఉండాలే ప్రతిరోజు గంట సమయం స్పెషల్ క్లాస్ ఏర్పాటు చేయాలని అన్నారు. 8వ తరగతి,9వ తరగతి విద్యార్థులపై సైతం శ్రద్ధ వహిస్తూ వారికి విషయ పరిజ్ఞానం సరిగ్గా అందేలా చూడాలని అన్నారు . ప్రతి ఉన్నత పాఠశాలలో సంక్రాంతి కంటే ముందు 10వ తరగతి సిలబస్ పూర్తి చేయాలని అన్నారు. 10వ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాస్ నిర్వహించాలని అన్నారు. పాఠశాలలో పిల్లలకు మెరుగైన పద్దతిలో విద్యా బోధన అందించాలని, పాఠ్యాంశాలు పిల్లలకు అర్థమయ్యే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో ఉపాధ్యాయుల క్లాసెస్ ను రెగ్యులర్ గా హెడ్ మాస్టర్ లు వినాలని కలెక్టర్ సూచించారు. స్కూల్ పిల్లలకు లైబ్రరీ పీరియడ్ తప్పనిసరిగా ఉండేలా చూడాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు హజరు ఎఫ్.ఆర్.ఎస్ నమోదు అయ్యేలా చూడాలని అన్నారు. పాఠశాల సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు యూ.ఐ.డి.సి లో నమోదు చేయాలని అన్నారు. పీఎం శ్రీ పథకానికి ఎంపికైన 16 పాఠశాలలకు సంబంధించి 88 లక్షల నిధులు అందుబాటులో ఉన్నాయని, నిబంధనల ప్రకారం ఈ నిధులను హెడ్ మాస్టర్ లు జనవరి 26 నాటికి వినియోగించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు నూతనంగా అందించిన కంప్యూటర్లను వినియోగించాలని, ఉన్నత తరగతి విద్యార్థులకు కంప్యూటర్ నాలెడ్జ్ అందే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలో పాత సామాన్లు, స్టోరేజ్ వస్తువులను పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, అకాడమిక్ మానిటరింగ్ అధికారులు పిఎం. షేక్ ,మల్లేశం ,జిసిడిఓ కవిత,మండల విద్యాధికారులు , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు , సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ సంబంధం హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదీ

**భూపాల్ పల్లి టౌన్, ప్రజా జ్యోతి, జనవరి 8.** జయశంకర్ భూపాలపల్లి జిల్లా,కాటారం మండల పరిధిలో నమోదైన అక్రమ సంబంధం హత్య కేసులో గురువారం రోజున గౌరవనీయులైన రమేష్ బాబు ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ న్యాయస్థానం, భూపాలపల్లి తుది తీర్పును వెలువరించింది.ఈ కేసులో నిందితుడు రాదండి రవి (వయస్సు 31 సంవత్సరాలు) ను దోషిగా నిర్ధారించిన న్యాయస్థానం, అతనికి జీవిత ఖైదీ కారాగార శిక్షతో పాటు రూ.10,500/- జరిమానా విధించింది. వివరాలలోకి వెళితే,కాటారం మండలం విలసాగర్ గ్రామానికి చెందిన నిందితుడు రాదండి రవి మరియు అదే గ్రామానికి చెందిన బోడ పూజ మధ్య కొంతకాలంగా అక్రమ సంబంధం కొనసాగుతోంది.

ఈ క్రమంలో నిందితుడు పూజ వద్ద నుండి సుమారు రూ.5 లక్షల నగదు మరియు బంగారు ఆభరణాలు తీసుకున్నాడు. అనంతరం ఆమె వివాహం చేసుకోవాలని ఒత్తిడి చేయడంతో, నిందితుడు ఆమెను హతమార్చాలని పథకం రచించాడు.అందులో భాగంగా 12-03-2019 రాత్రి సుమారు 10.00 గంటల సమయంలో, పూజ ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి ఆమెపై కిరోసిన్ పోసి నిప్పంటించాడు. తీవ్రంగా గాయపడిన పూజను హాస్పిటల్‌కు తరలించగా, చికిత్స పొందుతూ 13-03-2019న మృతి చెందింది.ఈ హత్య కేసును పోలీసులు శాస్త్రీయంగా దర్యాప్తు చేసి పక్కా ఆధారాలతో చార్జ్‌షీట్ దాఖలు చేయగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఎదులాపురం శ్రీనివాస్ సమర్థవంతంగా వాదనలు వినిపించడంతో నిందితుడికి శిక్ష ఖరారైంది.ఈ కేసు దర్యాప్తులో సీఐలు హథిరాం, కే. శివప్రసాద్, ఎస్ఐ నరేష్, లైజెనింగ్ ఆఫీసర్ వెంకన్న, సీడీఓ రమేష్ లు కీలకంగా పనిచేసినందుకు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్ గారు వారిని అభినందించారు.ఈ తీర్పుతో నేరాలకు పాల్పడే వారికి కఠిన శిక్షలు తప్పవని, చట్టం ముందు ఎవరూ తప్పించుకోలేరని పోలీసులు స్పష్టం చేశారు.

# నాగార్జున డైరీ ప్రారంభం

**చిట్యాల( ప్రజా జ్యోతి) జనవరి 8,** మండల కేంద్రంల్లో నాగార్జున డైరి పార్లర్ నూతన శాఖ నాగార్జున డైరీ సీఈఓ కృష్ణ ప్రసాద్ ఎండి ప్రభాకర్ రావు ,వార్డ్ మెంబర్ తౌటం నవీన్ ,ముఖ్యఅతిథిగా సర్పంచ్ తౌటం లక్ష్మ చేతులమిదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తౌటం నవీన్ మాట్లాడుతూ 2006లో ప్రారంభించిన నాగార్జున డైరీ వినియోగదారులకు నాణ్యత కూడిన ఉత్పత్తులను అందించడమే ధ్యేయమని పాడి రైతులకు నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు నాగార్జున పాలు పెరుగు పన్నీరు, నాగార్జున రైస్ ఆర్ఎన్ఆర్ జైశ్రీరామ్ వినియోగదారులు ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో నాగార్జున కంపెనీ సేల్స్ మేనేజర్ వెనిశెట్టి శివకుమార్ గ్రామ ప్రజలు, కంపెనీ ఏఎస్ఎమ్ వెంకటేష్ విజయ్ రాకేష్ పార్లర్ నిర్వాహకులు సిద్ధార్థ సురేష్ కంకణాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి ఎక్స్ ప్లోజివ్ వ్యాన్ బైక్ డీకొని వ్యక్తి మృతి

**భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి, జనవరి 8.** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోనీ కృష్ణ కాలనీ అంబేద్కర్ స్టేడియం సమీపంలో కేటీకే ఆరవ గని నుండి వస్తున్న సింగరేణి సంస్థకు చెందిన ఎక్స్ క్లూజివ్ వ్యాన్, మరియు టూవీలర్ బైక్ ఢీకొన్న సంఘటనలో కృష్ణ కాలనీకి చెందిన వ్యక్తి దొడ్డ రమణయ్య మృతి చెందాడు. మృతుడు కృష్ణ కాలనీలో చిన్న కిరాణం నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నారు వీరికి భార్య ఇద్దరు కుమారులు కలరు. ఇతని మృతితో కృష్ణ కాలనీలో విషాదఛాయలు అలముకున్నాయి..



# కట్ర్యాల శ్రీ మల్లికార్జున దేవస్థాన కమిటీ ఎన్నిక





**వర్ధన్నపేట జనవరి 8 ప్రజా జ్యోతి** :వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి సంక్రాంతి బ్రహ్మోత్సవాల సందర్భంగా 2026 సంవత్సరానికి గాను గురువారం ఉత్సవ కమిటీని గ్రామస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కమిటీ గౌరవ అధ్యక్షుడిగా గుజ్జ రవీందర్ రెడ్డి, అధ్యక్షుడిగా చేవ్వల్ల స్వామి, ఉపాధ్యక్షుడిగా చెంగల చిరంజీవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అదే విధంగా ముత్యాల సంజీవ, కృష్ణ, యాదగిరి, కుమార్ రాజా, ప్రశాంత్, అశోక్, దేవేందర్, వెంకన్న, ముత్యాల మల్లేశం, జంపాల మల్లేశం, లింగాలులను కమిటీ డైరెక్టర్లుగా ఎన్నుకున్నట్లు గ్రామ సర్పంచ్ రాయపురం రమ్య రాజు ప్రకటించారు.కమిటీ ఎన్నిక నేపథ్యంలో నెలకొన్న రాజకీయ సవాళ్లను గ్రామస్తులు సమిష్టిగా ఎదుర్కొని కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేయడంతో గ్రామంలో సానుకూల వాతావరణం నెలకొంది. ఉత్సవాల విజయానికి గ్రామస్తులంతా కలిసి కట్టుగా పనిచేస్తామని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.